క్లుప్తంగా

కాళికాంబదేవికి ప్రత్యేక పూజలు



నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని గాంధీచౌక్‌లో వెలసిన శ్రీకాళికాంబ చంద్రశేఖరస్వామి దేవస్థానంలో కార్తీక మాసం శుక్రవారం సందర్భంగా కాళికాంబదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌కు ఉదయం సుప్రభాతసేవ, పంచామృతాభిషేకం అనంతరం వివిధ రకాల పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీలో ఆశీనులు గావించి ఆలయ ప్రాకారంలో ప్రదక్షిణలు చేపట్టారు.

సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన



రెడ్డిపల్లెలో సీసీ రోడ్డు నాణ్యతను పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ అధికారులు

రుద్రవరం: మండలంలోని చిలకలూరు,బి.నాగిరెడ్డిపల్లె,రెడ్డిపల్లె గ్రామాల్లో నూతనంగా వేసిన సీసీ రోడ్ల నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. ఇటీవల ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పర్యటించగా స్థానికులు రోడ్ల సమస్యను ప్రస్తావించగా నిధులు మంజూరు చేయించగా సీసీ రోడ్లు నిర్మించారు. చిలకలూరులో రూ.13.50లక్షలు, బి.నాగిరెడ్డిపల్లెలో రూ.5లక్షలు, రెడ్డిపల్లెలో రూ.12.50లక్షలతో రోడ్ల పనులు పూర్తి చేశారు. వాటిని క్వాలిటీ కంట్రోల్ ఏఈ ఆయాజ్ , పీఆర్ ఏఈ వెంకటరాముడు,ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు బైరి హరి,బ్రహ్మం ఉన్నారు.

పులిమద్దిని వ్యవసాయ కేంద్రంగా మారుస్తాం

నంద్యాల(అర్బన్): మండలంలోని పులిమద్ది గ్రామాన్ని వ్యవసాయ కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తామని ఆర్‌ఏఆర్‌ఎస్ ఏడీఆర్ వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామంలో సాగు చేస్తున్న వివిధ పంటలు, పాడి రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం దత్తత గ్రామమైన పులిమద్దిలో శుక్రవారం సర్పంచ్ రఘురామి రెడ్డి ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించి పశువులకు మినరల్ మిక్చర్ పంపిణీ చేశారు. శాస్త్రవేత్తలు డాక్టర్ శివరామకృష్ణ, భాస్కర్‌రావు, శ్రీనివాస రెడ్డి, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు

నంద్యాల (న్యూటౌన్): స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నంద్యాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఉదయానంద ఆసుపత్రి వైద్యులు ప్రణీత్, సుస్మిత, చేతన మాట్లాడారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు దండె దస్తగిరి, ప్రిన్సిపాల్ చక్రధర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

తూనికలు, కొలతల్లో తేడాలను గుర్తించాలి



మాట్లాడుతున్న దయాకర్‌రెడ్డి

నంద్యాల(అర్బన్): గ్రామ, వార్డు స్థాయి సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు తూనికలు, కొలతల్లో తేడాలు గుర్తించాలని తూనికలు, కొలతలు శాఖ డిప్యూటీ కంట్రోలర్ దయాకర్ రెడ్డి తెలిపారు. స్థానిక డీఎల్‌డీఓ కార్యాలయంలో శుక్రవారం నంద్యాల పరిసర ప్రాంతాల్లోని సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లకు తూనికలు, కొలతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అసిస్టెంట్ డిప్యూటీ కంట్రోలర్ జిలానీ బాషా, నంద్యాల ఇన్‌స్పెక్టర్ అనిత, డోన్ ఇన్‌స్పెక్టర్ ఖాజా హుసేన్ పాల్గొన్నారు.

వేకువనే పింఛన్ల పంపిణీ



ఆర్.పాంపల్లెలో సుబ్బమ్మకు పింఛన్ అందజేస్తున్న వలంటీర్ బ్రహ్మం

ఉయ్యాలవాడ : మండలంలో పింఛన్ల పండుగ వేకువజాము నుంచే మొదలయింది. శుక్రవారం గ్రామ వలంటీర్లు కోడి కూయకముందే పింఛన్ సొమ్మును లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. మండలంలో 11 గ్రామ సచివాలయాల పరిధిలో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లతో ఫించన్ పంపిణీ చేపట్టామని అధికారులు తెలిపారు.

వేతనాలు పెంచాలి

నంద్యాల(న్యూటౌన్): అంగన్‌వాడీలకు వేతనాలు పెంచి గ్రాట్యుటీ అమలు చేయాలని, ఈ నెల 8వ తేదీ నుంచి చేపట్టే నిరవధిక సమ్మెకు మద్దతివ్వాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు నిర్మలమ్మ, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు కోరారు. శుక్రవారం నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి వినతి పత్రం అందజేశారు.



శిరివెళ్ల వద్ద రీచార్జ్ అయిన బోరుబావి

పుష్కలంగా సాగునీరు

శిరివెళ్ల: తెలుగుగంగ, కేసీ కెనాల్‌కు వారా బందీ పద్ధతిలో పంటలకు సాగునీరు విడుదల చేస్తున్నారు. కేసీ కెనాల్, తెలుగుగంగ కింద వరి, మినుము, జొన్న పంటలు అధికంగా సాగయ్యాయి. కేసీ కెనాల్ కింద అధిక ఆయకట్టున్న 16వ లాక్‌కు అధికారులు గత నెల 18వ తేదీ నుంచి నీటిని విడుదల చేశారు. అధికారులు, కాల్వల వెంట తిరుగుతూ నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అలాగే.. మోటార్లు వినియోగించకుండా రైతులకు ఇప్పటికే అవగాహన కల్పించడంతో చివరి ఆయకట్టు పంటలకు కూడా నీరందింది. అలాగే.. శిరివెళ్ల, యర్రగుంట్ల, గోవిందపల్లె సబ్ ఛానల్‌కు నీరు పుష్కలంగా అందింది. నీటి విడుదలతో బోర్లు, బావులు రీజార్జవడంతో జలకళను సంతరించుకున్నాయి. ఎండిపోయే దశలోనున్న పంటలకు నీటి తడులివ్వడంతో ప్రస్తుతం పచ్చగా కళకళలాడుతుండటంతో అన్నదాతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



కుందూనదీ తీరంలోని క్రిష్టిపాడు వద్ద విరగ్గాసిన వరి



చాకరాజువేములలో మొక్క నిండా కాయలతో పత్తి పైరు

విరగ్గాశాయి..

దొర్నిపాడు: వరుణుడి జాడ లేదు.. జలాశయాల్లో నీరు అడుగంటింది.. ముందుగా రూ. వేలల్లో కౌలు చెల్లించాం... ఈ సారీ పంటల పరిస్థితి ఎలా.. అని కలవరపడుతున్న రైతులకు దిగుబడులు సిరులు కురపించేలా ఉన్నాయి. కుందూ, కేసీ కెనాల్ కింద సాగు చేసిన వరి, మిరప, పత్తి, జొన్న, కంది పంటలు ఆశాజనకంగా ఉన్నాయి.

వరి పంట ఎకరానికి 40 బస్తాలు వస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. అలాగే పత్తి పంట కూడా మంచి దిగుబడి వచ్చే అవకాశముందని చెబుతున్నారు. ముందస్తుగా సాగు చేసిన విత్తన పత్తిలో ఆశించినంత కాయలు ఉండటంతో క్రాసింగ్ పనులు మానేశారు. పంటలన్నీ ఆశాజనకంగా ఉండటంతో దిగుబడులపై దిగులు లేదంటున్నారు.

సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

రుద్రవరం: సంక్షేమ పథకాలను సక్రమంగా, పారదర్శకంగా అర్హులందరికీ అందజేయడం జగనన్నకే సాధ్యమైందని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ముత్తలూరు గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామస్తుల నుంచి ఆయనకు ఘన స్వాగతం లభించింది. అనంతరం ఇంటింటికీ వెళ్లి బుక్‌లెట్‌లు అందజేసి ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. 1వ తేదీ కావడంతో వృద్ధులు,వితంతులవులు, దివ్యాంగులతో మాట్లాడి పింఛన్ సొమ్ము అందిందా.. వలంటీర్లు ఇంటి వద్దకే తీసుకొచ్చి ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. తమకు కార్యాలయాల చుట్టు తిరిగే పని లేకుండా 1వ తేదీనే ఇంటి వద్దకే వచ్చి సొమ్ము అందజేస్తున్నారని వారు చెప్పారు. ఇలా పథకాలు సక్రమంగా చేతికందజేయాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకుందామని కోరారు. సచివాలయ పరిధిలో 1,242 కుటుంబాలు ఉండగా ప్రత్యక్షంగా,పరోక్షంగా ప్రభుత్వం నుంచి రూ.42 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, తహసీల్దారు రవీంద్ర ప్రసాదు, ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, ఏఈలు రాఘవేంద్రారెడ్డి,ప్రమోద్,ఏపీఎం కల్పలత, ఏపీఓ ప్రతాప్,ఏఓ శ్రీకృష్ణ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ప్రసాదరెడ్డి, నాయకులు మధు,రామక్రిష్ణారెడ్డి,శంకర్‌రెడ్డి, అంకిరెడ్డి,చిన్న వెంకటరాముడు,బద్రినారాయణ, నారాయణరెడ్డి, భాస్కరెడ్డి, శ్రీనివాస రెడ్డి, శేఖర్‌రెడ్డి, బైరిశంకర్, శుద్దుల కృష్ణుడు, రమణారెడ్డి,మాధవ,ఎర్రన్న ఉన్నారు.

మందలూరు రోడ్డుకు మోక్షం

మందలూరు రోడ్డు నిర్మాణానికి నిధు లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు.



ముత్తలూరులో పథకాల లబ్ధిని వృద్ధుడికి వివరిస్తున్న ఎమ్మెల్యే గంగుల

ముత్తలూరులో గడప గడపలో.. ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ మండలం పడకండ్ల నుంచి రుద్రవరం మండలంలోని మందలూరు, చందలూరు, మాచినేని పల్లె గ్రామాల మీదుగా గుర్రప్ప మాన్ల వరకు రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం దాదాపు రూ.5.92 కోట్లు మంజూరు చేస్తూ జీఓ విడుదల చేసిందన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తి కాగానే రోడ్డు నిర్మాణ పనులు మొదలవుతాయని చెప్పారు. విషయం తెలుసుకున్న స్థానికులు ఎమ్మెల్యేను సన్మానించారు.

మహిళల అభ్యున్నతే లక్ష్యం

ఆళ్లగడ్డ: మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో భాగంగా శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అర్బన్ మెప్మా మార్కెట్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి గురువారం అర్బన్ మెప్మా మార్కెట్ ద్వారా వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకునేందుకు సంత మార్కెట్‌లో అవసరమైన స్థలాన్ని తాత్కలికంగా కేటాయిస్తామని చెప్పారు. మెప్మా అధికారులు శోభా, వెంకటసుబ్బయ్య, విద్యాసాగర్ ఉన్నారు.



అర్బన్ మెప్మా మార్కెట్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు

5న వేలం పాటలు

శిరివెళ్ల: ఈ నెల 5వ తేదీన శ్రీ సర్వనరసింహస్వామి ఆలయంలో తలనీలాల పోగు చేసుకునేందుకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఈఓ నరసయ్య శుక్రవారం తెలిపారు. ఈ నెల 6వ తేదీ నుంచి వచ్చే ఏడాది డిసెంబర్ 5 వరకు తలనీలాలు సేకరించుకునే హక్కు ఉంటుందని, వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 5 వేలు డిపాజిట్ చెల్లించాలని సూచించారు. ఆలయానికి బకాయిలున్న వారు ఇందుకు అనర్హులని పేర్కొన్నారు.

రైతులు జాగ్రత్తగా ఉండాలి

చాగలమర్రి: ఈనెల 4,5వ తేదీల్లో తుపాన్ ప్రభావం ఉండనుందని సమాచారం మేరకు రైతులు జాగ్రత్తగా ఉండాలని ఏఓ రంగనేతాజీ సూచించారు. శుక్రవారం మండలంలోని గోడిగనూరు గ్రామ రైతుభరోసా కేంద్రంలో సర్పంచ్ చీపాటి సంజీవరాయుడు ఆధ్వర్యంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ తుపాను ప్రభావం ఉన్నందువల్ల కల్లాల్లో ఉన్న ధాన్యం, కోతకు వచ్చిన మినుము, వరి తదితర పంటలను కాపాడుకోవటానికి రైతులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. రబీ పంటలు సాగు చేసిన రైతులు పంట నమోదు చేయించుకోవాలని చెప్పారు. పీఎం కిసాన్‌కు సంబంధించి ఇంకా ఏవరైనా రైతులు ఈ కేవైసీ, ఎన్‌పీసీఐ మ్యాపింగ్ కానివారు ఈ నెల 31లోపు చేయించుకోవాలన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

ఉయ్యాలవాడ : స్థానిక బీసీ కాలనీలోనున్న 4వ అంగన్‌వాడీ కేంద్రంలో బండపరుపు, మురుగు కాలువ నిర్మాణం పనులను ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ శుక్రవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ఆయా పనులకు మండల పరిషత్ నిధుల నుంచి రూ.4.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, నర్సిపల్లె సర్పంచ్ పల్లె గురుప్రసాద్‌రెడ్డి ఉన్నారు.

పిల్లలు బడుల్లోనే ఉండాలి

నంద్యాల: బడి ఈడు పిల్లలందరూ కచ్చితంగా పాఠశాలల్లోనే ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ శామూన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే, బాల కార్మికుల నిర్మూలనపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బషీరున్నిసా బేగం, జిల్లా కోఆర్డినేటర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ఎన్జీవోలు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే పూర్తయిన నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంఈఓలు, హెచ్ఎంలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు,వలంటీర్లు టీంలుగా చర్యలు చేపట్టాలన్నారు. పిల్లలను పనిలో పెట్టుకున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ఆయన ఆదేశించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్

పొలంబడిని సద్వినియోగం చేసుకోండి

నంద్యాల(అర్బన్): పొలంబడిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల మండల ఏఓ ప్రసాదరావు తెలిపారు. మండలంలోని అయ్యలూరు గ్రామంలో శుక్రవారం పొలంబడి క్షేత్ర దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఏఓ మాట్లాడుతూ గ్రామంలో 14 వారాలుగా వరి పంటలో పొలంబడి కార్యక్రమం నిర్వహించామన్నారు. ఏఈఓ ముక్తార్ బాష, అనిల్ కుమార్‌రెడ్డి, షర్మిల, మాధవి, రైతులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజమే లక్ష్యం



పోషకాహార కిట్లు అందిస్తున్న లయన్స్ క్లబ్ సిబ్బంది,



దొర్నిపాడులో ఎయిడ్స్‌పై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నంద్యాలటౌన్: ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా శుక్రవారం నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వలంటరీ హెల్త్ సర్వీసెస్ సొసైటీ నిర్వహణలో స్థానిక ఏఆర్‌టీ సెంటర్‌లో హెచ్‌ఐవీ బాధితులు పది మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశారు.ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, హెచ్‌ఐవి నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, సెంటర్ నిర్వాహకులు చిన్న స్వామి, క్లబ్ సభ్యులు రామకృష్ణుడు,సోమేశ్వర నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక పరివర్తన లైఫ్ సెంటర్‌లో ఎయిడ్స్ పై మహిళా వైద్యులు అవగాహన కల్పించి అక్కడున్న వారికి అవసరమైన పోషకాహార కిట్లు,మందులు, దుస్తులు పంపిణీ చేశారు. ఐఎంఏ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వసుధ, నంద్యాల ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ కల్పన, డాక్టర్లు కల్పన, సరిత,నర్మదా పాల్గొన్నారు.

దొర్నిపాడు: ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ నాగేంద్ర సూచించారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురష్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెచ్‌ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

శిరివెళ్ల: ఎయిడ్స్ అంటు వ్యాధి కాదని సీహెచ్ఓ రాం మోహన్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం వైద్య సిబ్బంది శిరివెళ్లలో ర్యాలీ చేశారు.

గోస్పాడు: హెచ్‌ఐవీపై ప్రజలకు అవగామన అవసరమని వైద్యాధికారి గోపాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎయిడ్స్ నివారణపై ర్యాలీ నిర్వహించారు. ఈఓఆర్‌డీ అనసూయ పాల్గొన్నారు.

రుద్రవరం:ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని రుద్రవరం పీహెచ్‌సీ వైద్యుడు నవీన్ కుమార్ తెలిపారు. శుక్రవారం వైద్య సిబ్బంది స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ప్రతిజ్ఞ చేశారు.

ఉయ్యాలవాడ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పుచ్చకాయలపల్లె కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థినులతో కలిసి గండికోట చారిటబుల్ ట్రస్టు ప్రసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై రాత పరీక్షలు నిర్వహించి విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. హెల్త్ కమ్యూనిటీ సూపర్‌వైజర్ హుసేన్‌బాషా, ఎస్ఓ అంజనమ్మ పాల్గొన్నారు.



చాగలమర్రిలో రెడ్ రిబ్బన్ ఆకృతిలో విద్యార్థినులు

నంద్యాల (న్యూటౌన్): నివారణ కంటే నిరోధన ముఖ్యమని శ్రీరామకృష్ణ డిగ్రీల కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సంధర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వైద్యులు మణిదీప్, మధుప్రీతి, ఎస్టేట్‌మేనేజర్ ప్రగతి రెడ్డి ఆధ్వర్యంలో 50 మందికి సరిపడ పౌష్టికాహారం కోసం రూ.20 వేలు నగదు అందజేశారు.

చాగలమర్రి: ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు-అంటించుకొనే వ్యాధి అని స్థానిక ప్రభుత్వ వైద్యులు షేక్. ఇమ్రాన్, అజీం బ్రిలి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం గౌసులాజం అన్నారు. శుక్రవారం ద్యార్థులతోర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు రెడ్ రిబ్బన్ ఆకృతిలో ప్రదర్శించారు. హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సీఓ రమణమ్మ, సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

పట్టణాన్ని శుభ్రంగా తీర్చిదిద్దాలి

నంద్యాల(సిటీ): పట్టణాన్ని సుందరంగా, శుభ్రంగా తీర్చిదిద్దాలని, ఇందులో సచివాలయ శానిటరీ సెక్రటరీల కీలక పాత్ర వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా అన్నారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సచివాలయ శానిటరీ సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగవ్వాలన్నారు. క్లాప్ యూజర్ ఫీ ప్రజలకు భారం కాకుడదన్నారు. ఎంహెచ్ఓ డాక్టర్ అంకిరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్‌రెడ్డి తదితరులున్నారు.

అందరికీ మేలు చేస్తున్న జగనన్నకు మద్దతునిద్దాం



ఎల్లావత్తులలో బుక్‌లెట్ అందజేసి ప్రభుత్వ పాలనను వివరిస్తున్న నాయకులు



పులిమద్దిలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించిన దృశ్యం

రుద్రవరం: నవరత్నాలతో పాటు వివిధ సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్న జగనన్నకు వచ్చే ఎన్నికల్లో అందరం మద్దతునిద్దామని మండల సచివాలయాల కన్వీనర్ నాగేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. మండలంలోని ఎల్లావత్తుల గ్రామంలో శుక్రవారం నోడల్ అధికారులు పల్లెకు పోదాం, వైఎస్సార్‌సీపీ నాయకులు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం చేకూర్చిన మేలు, పథకాల లబ్ధిని వివరించారు. అనంతరం వాటికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అలాగే నాయకులు గ్రామంలో ఇంటింటికీ తిరిగి టీడీపీ పాలనలో పథకాల అమలు, ప్రస్తుతం అందుతున్న పథకాల గురించి, నాటి పాలనను నేటి పాలనతో పోల్చి వివరించారు.లక్ష్మీరెడ్డి, కృష్ణమూర్తి,జయరాముడు ఉన్నారు.

నంద్యాల(అర్బన్): మండలంలోని పులిమద్ది గ్రామ ప్రజలకు ప్రభుత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.12.35 కోట్ల లబ్ధి చేకూర్చిందని సర్పంచ్ రఘురామిరెడ్డి తెలిపారు. పల్లెకు పోదాంలో భాగంగా శుక్రవారం పులిమద్దిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమాభివృద్ధికి సంబంధించిన డిస్‌ప్లే బోర్డును ఈఓఆర్డీ మహీధర్‌రెడ్డి, సచివాలయ సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.

శిరివెళ్ల: సంక్షేమ పథకాలతో అర్హులందరికీ లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి అన్నారు. శుక్రవారం గుంప్రమాన్‌దిన్నెలో పల్లెకు పోదాం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలు, పాలన తీరుపై ఆరా తీశారు. ఈ క్రమంలో ఎస్సీ కాలనీలో ఓ ఇంటి వద్దకు వెళ్లి జగనన్నకు మద్దతునివ్వాలని కోరగా.. ఓబులమ్మ అనే 80 ఏళ్ల వృద్ధురాలు ఇంటి నుంచి బయటకు వచ్చి మళ్లీ సీఎంగా గెలిచేది జగనేనంటూ గట్టిగా చెప్పడంతో నాయకులంతా హర్షద్వానాలు వ్యక్తం చేశారు. కాగా సచివాలంలో జరిగిన సభలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో గ్రామంలో రూ. 21 కోట్లను అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. మండల ఉపాధ్యక్షురాలు చీమల అనూష, సర్పంచు తలారి జానకమ్మ, మాజీ సర్పంచు నరసింహారెడ్డి, నాయకులు ఉశేనిరెడ్డి, రాజారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చిన్న స్వామి, శంకర్, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి

నంద్యాల(సిటీ): పట్టణంలోని 11వ వార్డులో వార్డు కౌన్సిలర్ తమీమ్ ఆధ్వర్యంలో వార్డుకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో సుమారు రూ.14.36కోట్ల మేర వార్డులో సంక్షేమాభివృద్ధికి వెచ్చించారన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

- 20వ వార్డు లలితానగర్‌లో వార్డు కౌన్సిలర్ మానిపాటి మురళీ ఆధ్వర్యంలో వార్డుకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అభివృద్ధి సంక్షేమాలను వివరించే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ వార్డు పరిధిలో నాలుగున్నరేళ్లలో రూ.16.20కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమాన్ని అందించారని చెప్పారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం విజయభాస్కరరెడ్డి, నాయకులు సన్నల సాయిరాంరెడ్డి పాల్గొన్నారు.
- 32వ వార్డులో సచివాలయ అడ్మిన్ మధుసూదన్ ఆధ్వర్యంలో వార్డుకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. వార్డు పరిధిలో రూ.18.50కోట్లతో అభివృద్ధి సంక్షేమ వివరాలను ప్రజలకు వివరించారు. నాయకులు మోహన్, మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ వరమద్దిలేటి పాల్గొన్నారు.



11వ వార్డులో సంక్షేమాభివృద్ధి ఫ్లెక్సీని ప్రారంభిస్తున్న అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు, కౌన్సిలర్ తమీమ్



పెద్దబోదనంలో మాట్లాడుతున్న ఎంపీపీ వీరభద్రుడు



గుంప్రమాన్‌దిన్నెలో జగన్‌కే నా ఓటు అంటున్న వృద్ధురాలు



20వ వార్డు లలితానగర్‌లో సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

చాగలమర్రి: మండలంలోని పెద్దబోదనం, చిన్నబోదనం గ్రామ సచివాలయానికి రూ.24 కోట్లు సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ఖర్చు చేసిందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జి.కుమార్‌రెడ్డి, ఎంపీపీ వీరభద్రుడు, సర్పంచ్‌లు యామా నర్సమ్మ, ముడియం శివమ్మ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దబోదనం గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ మహబూబ్‌దౌలా ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధిని వివరించే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, తోడేండ్లపల్లె గ్రామ సర్పంచ్ గోవిందయ్య, సచివాలయ కన్వీనర్ యామా బాలకృష్ణారెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు రమణారెడ్డి, ముడియం చిన్ననాయుడు, వంగాల నారపురెడ్డి, జేసీఎస్ మండల కార్యదర్శి వెంకట్రామిరెడ్డి సచివాలయ కార్యదర్శి సబియా పాల్గొన్నారు.